ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్టేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

గాయత్రి వార్తలు
జాతీయ తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 05-9-2025 సంపుటి : 1 సంచిక :84 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

**ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు**
**పట్టణాభివృద్ధిసదా పురోగతి**
**భారీ పరిశ్రమలకు ఆత్మవిశ్వాసం**
**పర్యాటకరంగం అభివృద్ధికి నూతన దిక్సూచి**
**విద్యా, సంక్షేమ రంగాల్లో సేవా కార్యక్రమాలు**
**ప్రజాభిముఖ నిర్ణయాలకు కేబినెట్ దృఢ సంకల్పం**
**29వ ఇ-క్యాబినెట్ సమావేశంలో ప్రజలకు, పరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చే తీర్మానాలు**




రాష్ట్ర సచివాలయంలో చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 29వ ఇ-క్యాబినెట్ సమావేశం, ఆరోగ్య సంరక్షణ, విద్య, పరిశ్రమలు, పర్యాటకం, మౌలిక సదుపాయాలు, ఇతర కీలక రంగాలలో పలు ముఖ్యమైన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఆర్థిక పురోగతి, ప్రజల సంక్షేమం, ఉద్యోగ అవకాశాల పెంపు లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వీటిని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు.

**ఆరోగ్య, వైద్య సేవలకు ప్రాధాన్యత**

ఆయుష్మాన్ భారత్ – పి ఎం జె ఏ వై – డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్య సేవ పథకం: ఈ పథకం కింద 5 కోట్లకు పైగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కొత్త యూనివర్సల్ హెల్త్ పాలసీని రూపొందించేందుకు, బీమా కంపెనీల నుండి టెండర్లను పిలవడానికి ఆమోదం తెలిపారు. ఈ పథకం ద్వారా, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రూ. 25 లక్షల వరకు, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు రూ. 5 లక్షల వరకు బీమా కవరేజ్ లభిస్తుంది.

## డీఎస్సీతో 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ: నారా లోకేశ్



**ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై లోకేశ్ ప్రకటన**
**జగన్‌పై లోకేశ్ విమర్శలు**
**బుడమేరు వరద నియంత్రణ, ఇతర అంశాలపై చర్చ**
**వైకాపా కుట్రలపై లోకేశ్ స్పందన**
**జీఎస్టీ సంస్కరణలపై మోదీకి కృతజ్ఞతలు**
**లోకేశ్‌ను అభినందించిన ఏపీ కేబినెట్**

రాష్ట్రంలో 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను విజయవంతంగా భర్తీ చేశామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. జగన్ ఒక్క డీఎస్సీని కూడా నిర్వహించలేదని విమర్శించారు. కేబినెట్ భేటీకి ముందు లోకేశ్ మంత్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులతో అభినందన సభ పెడితే బాగుంటుందని లోకేశ్‌కు మంత్రులు సూచించారు.

## ప్రభుత్వం పారదర్శకంగా యూరియా పంపిణీ.



**గత ప్రభుత్వం కన్నా ఎక్కువ యూరియా పంపిణీ, కృత్రిమ కొరత అవాస్తవం.**
**మార్క్ ఫెడ్ కు ప్రాధాన్యత, ప్రైవేట్ పంపిణీ నిష్పత్తి 70:30కి పెంపు.**
**నిఘా, తనిఖీలతో బ్లాక్ మార్కెట్ కు అవకాశం లేదు.**
**ఇతర రాష్ట్రాల కంటే ఏపీకి అధిక యూరియా కేటాయింపు.**
**ఈ-కేవైసీ పూర్తి చేసుకున్న రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ.**
**అన్నదాతలకు సుఖీభవ నగదు జమ**
**వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు**

:
రాష్ట్రవ్యాప్తంగా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## ఉగ్రవాదంపై సింగపూర్ తో కలిసి పోరాడుతున్నాం: ప్రధాని మోదీ

**భారత్-సింగపూర్ భేటీ: రోడ్‌మ్యాప్ విడుదల**
**ఉగ్రవాదంపై సమష్టి పోరాటం తప్పనిసరి: ప్రధాని మోదీ**
**మోదీ, లారెన్స్ వాంగ్ మధ్య చర్చలు**
**భారత్-సింగపూర్ మధ్య ఒప్పందాలు**



ఉగ్రవాదంపై సింగపూర్ తో కలిసి భారత్ పోరాడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గురువారం ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్, న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సందర్భంగా ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు అవసరమైన రోడ్‌మ్యాప్‌ను విడుదల చేశారు.
ప్రస్తుతం ఉన్న భౌగోళిక రాజకీయ ఒడిదొడుకులను తట్టుకోవడానికి ఇరు దేశాల సంబంధాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని లారెన్స్ వాంగ్ నొక్కి చెప్పారు. దీనిపై ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదంపై సమష్టిగా పోరాడటం మానవత్వాన్ని నమ్మే ప్రతి దేశం విధి అని రెండు దేశాలు బలంగా విశ్వసిస్తున్నాయని చెప్పారు. ఇదే పరస్పర ప్రయోజనాలకు, శాంతి, సుసంపన్నతకు అవసరమైన సమష్టి దార్శనికతను అందిస్తుందన్నారు.
ఈ సందర్భంగా భారత్-సింగపూర్ మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. డిజిటల్ అసెట్ ఇన్నోవేషన్‌పై భారత రిజర్వ్ బ్యాంక్, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్ మధ్య అగ్రిమెంట్ జరిగింది.

## ఎన్నికల హామీ మేరకు మైనింగ్ లీజుల్లో 15శాతం వడ్డెరలకు: మంత్రి కొల్లు రవీంద్ర




## రైతులంతా జగన్ ఇంటి దగ్గర నిరసన చేపట్టాలి: ఎంపీ అప్పల నాయుడు

విశాఖపట్నం: ఏపీలో రైతాంగానికి అన్యాయం జరుగుతోందని మాజీ సీఎం జగన్, వైకాపా నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ నెల 9న రైతుల కోసం వైకాపా నేతలు నిరసన కార్యక్రమాలు చేస్తామంటున్నారని, వారంతా రైతులను మోసం చేసిన జగన్ ఇంటిదగ్గర నిరసన చేపట్టాలని అన్నారు.
"గత ఐదేళ్లలో యూరియా, విత్తనాలను బ్లాక్ చేసిన జగన్..తన మేనమామ ఫ్యాక్టరీలకు తరలించారు. ఫేక్ వార్తలు సృష్టించడంలో జగన్‌మోహన్ రెడ్డి దిట్ట. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇస్తుంది. ప్రజలు ఆనందపడే విధంగా పాలన జరుగుతుంది.



## ప్రజలే జగన్‌కు ప్రతిపక్షహోదా ఇవ్వలేదు: ప్రత్తిపాటి



అమరావతి: 'జగన్ ఒంటి నిండా విద్వేషమే.. నరనరాన విషమే.. అణువణువూ అహంకారమే' అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. రైతులకు యూరియా దొరకడం లేదని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆస్తి కోసం సోదరిని దూరం పెట్టిన వ్యక్తి.. ఆడ బిడ్డలకు రక్షణ లేదంటున్నారని ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి మీడియాలో దుష్ప్రచారం చేసి ఆనందించే వ్యక్తిత్వం జగన్‌దని దుయ్యబట్టారు. వైకాపా హయాంలో రైతు ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలే తనను ప్రతిపక్షనేత చేయలేదన్న నిజం గ్రహించలేని స్థితిలో జగన్ ఉన్నారని ఎద్దేవా చేశారు.

## క్రెడాయ్ ప్రాపర్టీ షోను సద్వినియోగం చేసుకోండి




క్రెడాయ్ ప్రాపర్టీ షో 2025 ను సద్వినియోగం చేసుకోవాలని క్రెడాయ్ చైర్మెన్ గోఫినాధ్, ప్రెసిడెంట్ రామప్రసాద్ తెలిపారు. తిరుపతిలో గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ తిరుపతిలో క్రెడాయ్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రాపర్టీ షో సెప్టెంబర్ 5, 6, 7 (2025) తేదీలలో డిబిఆర్ హాస్పిటల్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి ప్రజలు, పరిసర ప్రాంతాలవారు అందరూ హాజరై ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ ప్రాపర్టీ షో లో ఓపెన్ ప్లాట్స్, అపార్ట్ మెంట్స్, విల్లాస్, స్టీల్, సిమెంట్, బిల్డింగ్ మెటీరియల్స్, ఫర్నిచర్, ఫెయింటిగ్స్, హోమ్ లోన్లకు సంబంధించిన ప్రముఖ బ్యాంకులు ఇండియన్ బ్యాంక్, ఎస్.బి.ఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఓవర్సీస్ బ్యాంక్ పాల్గొంటాయని వివరించారు. ఆటో మొబైల్స్, ఇతర కంపెనీలు, అనేక స్టాల్స్ లో పాల్గొననున్నాయని తెలిపారు. ప్రజలు ఇక్కడ తుడా అప్రూవలతో అన్ని అనుమతులు కలిగిన క్లియర్ టైటిల్ ప్రోపర్టీస్ ను ను చూడవచ్చు, కొనుగోలు చేయవచ్చునని, ఇల్లు లేదా ప్రాపర్టీ కొనుగోలు చేయదలచిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని క్రెడాయ్ చైర్మెన్ గోఫినాధ్, ప్రెసిడెంట్ రామప్రసాద్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ బాబు, సెక్రటరీ నరసింహ రెడ్డి, ట్రెజరర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్వర్ణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్.**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి వుందని,రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించబడిన తరుణం చరిత్రాత్మకమైన ఘట్టమని జల్లి మధుసూదన్ అన్నారు. ఈ నియామకం విజయదశమి 2025 నాటికి దేశంలోనే శక్తివంతమైన ఆర్గనైజింగ్ వ్యవస్థగా నిలిచిన రాష్ట్రీయ సేవా సంఘ్ 100 సంవత్సరాల శతదినోత్సవం జరుపుకుంటున్న సమయంలో రావడం తనకు గర్వంగా ఉందన్నారు. కేవలం ఒక ఆలోచనగా ప్రారంభమైన హిందూ సంఘటన ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి, నేడు భారతదేశ అధికారాన్ని శాసించే స్థాయికి ఎదగడం భారత చరిత్రలో విశిష్టమైన మార్పు అని అన్నారు.

ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం లో భారత్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తూ, పాకిస్తాన్%-%కాశ్మీర్ సమస్యలతో పాటు దేశ భవిష్యత్తు నిర్మాణంలోనూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్జి, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, జాతీయ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ సంతోషి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దయాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ,జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా నాయకులు టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నిషిదా రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు, ఇతర నాయకులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, జిల్లా, మండల స్థాయి నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎన్నో సమస్యలతో వెనకబడిన పరిస్థితిలో ఉంది. గత వైసిపి ప్రభుత్వ పాలన రాష్ట్రాన్ని మరింత వెనుకబాటుగా మార్చింది. ఈరోజు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం %-% ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమిష్టి కృషితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోంది. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ సహకారం వల్ల ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదగడానికి మార్గం సుగమమవుతోంది.

ఇలాంటి సవాళ్లతో కూడిన సమయంలో తనకు అప్పగించిన ఈ బాధ్యతను ఛాలెంజ్‌గా స్వీకరిస్తున్నానన్నారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, ఎన్జీవోలు, కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు అందరి సూచనలు,సలహాలు, సహకారాలతో సమాజంలో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని జల్లి మధుసూదన్ తెలిపారు.ఈ విలేకరుల సమావేశం లో వీరితో పాటు గోపి, చంద్రశేఖర్, బాలాజీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ - పంట నమోదు కార్యక్రమంను సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




ఈ-పంట నమోదు కార్యక్రమంను సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్ తో కలిసి డివిజన్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్ర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ - పంట నమోదు కార్యక్రమం పై సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ - 2025 సీజన్ కు గాను ఈ-పంట నమోదు కార్యక్రమం జూలై 15 వ తేదీ నుంచి ప్రారంభం అయిందన్నారు. ఈ సీజన్ లో పంట వేసిన, పంట వేయని అన్ని భూములను ఈ పంట యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. 13.48 లక్షల సర్వే నంబర్ లో ఉండే పంట వేసిన, వేయని భూములను సెప్టెంబర్ 30 లోపు రైతు సేవా కేంద్రాల్లో పని చేసే అధికారులు ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,72,000 సర్వే నెంబర్ లోనీ భూములను సర్వే చేసి పంట నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలోని అధికారులు తమ పరిధిలోని రైతుల భూముల వివరాలను తప్పకుండా నమోదు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ- పంట నమోదు కార్యక్రమం ను సీరియస్ గా తీసుకొని సెప్టెంబర్ 30 లోపు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో చాలా గ్రామాలు ఈ- పంట నమోదు లో వెనుకబడి ఉన్నాయని శ్రద్ధ చూపాలన్నారు. డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ - పంట నమోదు కార్యక్రమంను వేగవంతం అయ్యేలా చూడాలన్నారు.

# మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

**రూ.5.70 లక్షలు విలువగల పది బైకులు స్వాధీనం**



పట్టణంలో మోటార్ సైకిల్ దొంగతనాలకు అర్బన్ పోలీసులు చెక్ పెట్టారు.గురువారం రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు.తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల పరిధిలో వరుసగా మోటార్ సైకిల్ దొంగతనాలు జరిపి ప్రజలకు భయం పుట్టించిన కోర్త సంతోష్ (43) ను రేణిగుంట పోలీసులు విన్నారి సర్కిల్ వద్ద చాకచక్యంగా పట్టుకున్నారని ఆయన తెలిపారు. దొంగ వద్ద నుండి పది మోటార్ సైకిళ్లు స్వాధీనం అయ్యాయి. వీటి అంచనా విలువ రూ. 5,70,000 అని పేర్కొన్నారు. ఈ ముద్దాయి గతంలో కూడా పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడన్నారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 48 కేసుల్లో ఉన్నాడని ప్రస్తుతం కోర్టుల్లో విచారణ ఎదుర్కొంటున్నాడని తెలిపారు. మోటార్ సైకిల్ దొంగతనాలు చేసి దర్జాగా తిరుగుతున్న నేరగాడిని పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారని తెలిపారు.స్వాధీనం చేసుకున్న బైకులు రేణిగుంట, చంద్రగిరి, అలిపేరి, తిరుచానూర్, భాకరాపేట, నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించినవని తెలిపారు. ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్టు చెప్పారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటై ఆపరేషన్ విజయవంతమైందని డీఎస్పీ తెలిపారు. బృందంలో రేణిగుంట సీఐ జయచంద్రతో పాటు సిబ్బంది చురుకైన పాత్ర పోషించారని ప్రశంసించారు. ప్రజలు బైకులు ఎక్కడ పెట్టిన లాకింగ్ సిస్టమ్ సరిగా వినియోగించాలని, రోడ్లపై నిర్లక్ష్యంగా వదలొద్దని డీఎస్పీ సూచించారు. పోలీసుల కళ్ళు ఎప్పుడూ నేరగాళ్లపై ఉంటాయని, ఎవరూ చట్టానికి తప్పించుకోలేరని ఆయన స్పష్టం చేశారు.

## విద్యాలయాల కేంద్రంగా శ్రీకాళహస్తి



**-డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాళహస్తి.**

ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన శ్రీకాళహస్తిని, ప్రపంచ స్థాయి విద్యాలయాలకు కేంద్రంగా గుర్తింపు తేవడానికి బొజ్జల కుటుంబం విశేషంగా కృషి చేస్తున్నదని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.

మాజీ మంత్రి, శ్రీకాళహస్తి అభివృద్ధికి బాటలు వేసిన గొప్ప దార్శనికుడు, స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి వారసునిగా సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన తండ్రి ఆలోచనలకు తగ్గట్టుగా పని చేస్తున్నారని కొనియాడుతూ, వారికి భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాన్ని బహూకరించి అభినందించారు.

గత వైసిపి ప్రభుత్వం శిధిలం చేసిన స్కిట్ కళాశాలను తిరిగి తరగతులు నిర్వహించేందుకు తగిన మరమ్మత్తులు చేసి, మంత్రి నారా లోకేష్ సహకారంతో, చిత్తశుద్ధితో కృషి చేసిన సుధీర్ రెడ్డి విద్య విలువ తెలిసిన సరస్వతీ పుత్రుడు అని, దానికి కొనసాగింపుగా ఇప్పుడు నవోదయ విద్యాలయ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో స్థాపించడానికి కేంద్రం నుండి అనుమతులు పొందడం ద్వారా బొజ్జల కుటుంబం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మరోసారి రుజువు చేశారని తెలిపారు.

అలాగే రాబోయే రోజులలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన నైపుణ్యాభివృద్ధి సంస్థలను, విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడానికి సుధీర్ రెడ్డి కృషి చేస్తారని తెలిపారు.

గతంలో స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కృషితో నెలకొల్పిన జాతీయ విద్యాసంస్థలతో పాటు మరిన్ని విద్యాసంస్థలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నెలకొల్పేందుకు ఆ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ క్లస్టర్ గా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సుధీర్ రెడ్డి గారిని విన్నవించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, ప్రొఫెషనల్ వింగ్ తిరుపతి పార్లమెంటు నాయకుడు గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

మొదటిపేజీ తరువాయి

ఆసుపత్రుల్లో చికిత్సలు: ఈ పథకం కింద 3,257 రకాల వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 324 వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. మోసాలను నివారించడానికి ప్రతి పేషెంట్‌కు క్యూఆర్ కోడ్, ఎన్.టి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తారు. జర్నలిస్టులకు కూడా ఈ పథకం కింద వైద్య సేవలు అందిస్తారు.

కొత్త వైద్య కళాశాలలు: ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో 10 కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. వీటిలో 2027-28 విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్లు ప్రారంభమవుతాయి.

పరిశ్రమలు, పెట్టుబడులు

పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు: రాష్ట్రంలో కొత్తగా అనేక పరిశ్రమలను స్థాపించడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మదర్ డైరీ ఫ్రూట్ అండ్ వెజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ (రూ. 427 కోట్లు, 180 ఉద్యోగాలు), ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (రూ. 786 కోట్లు, 2,500 ఉద్యోగాలు), అపోలో టైర్స్ లిమిటెడ్ (చిత్తూరు జిల్లాలో, రూ. 1,110 కోట్లు, 500 ఉద్యోగాలు), హెచ్.ఎఫ్.సి.ఎల్ లిమిటెడ్ (అనంతపురం జిల్లాలో, రూ. 1,197 కోట్లు, 870 ఉద్యోగాలు) వంటి సంస్థలకు ఆమోదం లభించింది.

ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్: మెస్సర్స్ స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన స్పేస్ సిటీ ఏర్పాటు, మెస్సర్స్ సిర్మా ఎస్.జి.ఎస్ టెక్నాలజీ లిమిటెడ్ (రూ. 1,595 కోట్లు, 2,168 ఉద్యోగాలు), మెస్సర్స్ హిండాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ (రూ. 586 కోట్లు, 613 ఉద్యోగాలు) వంటి ఎలక్ట్రానిక్స్, ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం లభించింది.

**మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి**

రాజధాని అమరావతి అభివృద్ధి: అమరావతిలో విద్యా, ఆరోగ్య సంస్థలకు భూముల కేటాయింపు, స్టాంప్ డ్యూటీ చెల్లింపు నుండి మినహాయింపు, ట్రంక్ మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు ఆమోదం తెలిపారు. ఇది నగరంలో కొత్త సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

బంగారం క్లస్టర్, భవనాల క్రమబద్ధీకరణ: మంగళగిరిలో రత్నాలు, ఆభరణాల పార్క్ ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌ను ప్రారంభించనున్నారు. అలాగే, ఆగస్టు 31, 2025 వరకు నిర్మించిన అనధికార భవనాల నియంత్రణ, క్రమబద్ధీకరణకు కొత్త పథకం

## సింగిల్ విండో ద్వారా సేవలు అందించండి: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి...

**సింగిల్‌విండో సొసైటీ ఛైర్మన్ మెంబర్లుగా ఎన్నికైనవారు అందుబాటులో ఉండి రైతులకు సేవలు అందించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచించారు.**



ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగరంగ వైభవంగా సింగిల్ విండో చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ

బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.పార్టీని నమ్ముకుని 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ నమ్మకానికి పేరు, చిత్తశుద్ధి కలిగిన వీరికి పదవులు ఇవ్వడం చాలా ఆనందకరమన్నారు.సింగల్ విండో భవనానికి త్వరలోనే శ్రీకారం చేపడుతున్నామని పార్టీ నాయకులకు పార్టీలు ఎప్పుడు ద్రోహం చేయదు అని రైతన్నలకు, పేదవారి హౌసింగ్ లోన్ కు, సింగిల్ విండో సభ్యులు అర్హులైన ప్రతి ఒక్కరు వారికి సేవ చేయాలని సూచించారు.గత ప్రభుత్వంలో సహకార బ్యాంకులో అనేక అక్రమాలు జరిగి, ప్రభుత్వం సొమ్ము అవినీతి జరిగిందని ఆరోపణ సింగల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి ఈ పదవి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు గురవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయ తోడ్పాటుకు నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫామింగ్ (ఎన్ ఎఫ్ ఎన్ ఎం) కింద కొత్త గ్రామాల ఎంపిక చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 291 గ్రామం సంఘాలలో ప్రకృతి వ్యవసాయం జరుగుతుండగా ఎన్ ఎఫ్ ఎన్ ఎం క్రింద 726 పంచాయితీలను ఎంపిక చేసామని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పాత గ్రామాలను మరియు కొత్త గ్రామాలను కలుపుతూ 300 క్లస్టర్స్ గా ఎంపిక అయిందన్నారు. ఈ పంచాయతీలలో ఒక పంచాయితీకి 125 మంది రైతులు 50 హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులతో ప్రకృతి వ్యవసాయ విధానాలు పిఎండిఎస్, ఏటీఎం,ఏ మోడల్స్ పై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పశుసంవర్ధక శాఖలో భాగంగా నవధాన్యాల సాగు (పిఎండిఎస్) వేయడం వల్ల భూమి సారవంతంగా ఏర్పడి ఎక్కువ దిగుబడి వస్తుందని ఈ నవధాన్యాలను కట్ చేసి పశువులకు పశుగ్రాసంగా ఉపయోగించడం వల్ల పశు వులలో రోగ నిరోధక శక్తి పెరిగి పశువులు ఆరోగ్యంగా ఉండి పాల ఉత్పత్తి పెరిగి పాలల్లో వెన్న శాతం కూడా పెరుగుతుందని రైతులు కలెక్టర్ గారికి వివరించడం జరిగింది. ఉద్యాన శాఖలో భాగంగా మోడల్ ఏ గ్రేడ్ మోడల్ లో అన్ని రకాల పండ్ల మొక్కలను వేసుకోవడం వల్ల కూడా రైతుకు అదనంగా ఆదాయం వచ్చిందని రైతులు వివరించారు. నవధాన్యాలు (పిఎండిఎస్) సాగు చేయడం వల్ల భూమికి రసాయనిక ఎరువులు వాడకం తగ్గిందని రైతులు కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయడం వల్ల రైతుకు ఖర్చు తగ్గిందని రైతులు తెలియజేయడం జరిగింది. డ్వాక్రా మహిళా సంఘాల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పిఎండిఎస్ (మిశ్రమ పంట విధానం) ఏటీఎం మోడల్స్, ఇన్పుట్స్ కి కావాల్సినటువంటి ఆర్థిక సహాయాన్ని లోన్స్ రూపంలో రైతులకు అందించాలని సూచించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించే విధంగా అందరూ అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.ప్రసాద్ రావు, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్, పిడి ఏపీఎంఐపి సతీష్, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం, రైతులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మరలా అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది

- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి
- ఉలవపాళ్ళ వినాయకుడుని దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే



**కావలి: గాయత్రి వార్తలు**
రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్, ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నాయకుల కృషి వల్ల ఆంధ్రప్రదేశ్ మరలా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామంలోని ప్రతిష్ఠిత గణనాధుడిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం రాత్రి దర్శించుకున్నారు. వినాయక ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉలవపాళ్ల గ్రామ అభివృద్ధికి ఇప్పటికే 25 లక్షల రూపాయల సిమెంట్ రోడ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రామన్న చెరువు సమస్యలను పరిష్కరించేందుకు 63 కోట్ల రూపాయల ఎస్టిమేట్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. త్వరలోనే ఎంఎస్ఎంఈ పార్క్ కోసం 24 ఎకరాల భూమిని తీసుకొని, గ్రామ ప్రజలకు తగిన పరిహారం చెల్లించి పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గానికి రామాయపట్నం పోర్టు, దామవరం ఎయిర్‌పోర్టు, జువ్వలదిన్నె హార్బర్, బిపిసిఎల్ ఇండస్ట్రీ, ఇండో సోలార్ ప్రాజెక్ట్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధి అవకాశాలకు దారితీస్తాయని చెప్పారు. మిత్రుడు బత్తల వెంకట తేజ ఆధ్వర్యంలో గ్రామ యువత, కమిటీలు కలసి ఎంతో అద్భుతంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారని ప్రశంసించారు. గ్రామ యువకులు తమ కష్టాన్ని, సమయాన్ని వెచ్చించి ప్రజలందరికీ ఆనందం పంచే కార్యక్రమాలు అందించారని, ఇది పల్లెల్లో సాంస్కృతిక వాతావరణానికి ఒక ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు. ఉలవపాళ్ల గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని, ఇక్కడ వినాయకుని విగ్రహాన్ని బయట నుంచి రప్పించాల్సిన అవసరం లేకుండా స్వయంగా గ్రామంలోనే ప్రతిష్ఠితమైన గణనాధుడు ఎప్పటికీ ఊరిని కాపాడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. అందుకే ఈ గ్రామం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉంటుందని, ఇక్కడి పిల్లలు ఉన్నత విద్యను పొంది ఉద్యోగాల్లో, ముఖ్యంగా సాఫ్ట్వేర్ రంగంలో ముందంజలో ఉన్నారని అన్నారు. గణనాధుడి రూపకల్పనలోని ప్రత్యేకతను ఎమ్మెల్యే వివరిస్తూ, మనిషికి లభించిన మానవ జన్మ గొప్పదని, ఆ జన్మలో సనాతన ధర్మాన్ని ఆచరించడం ద్వారా సమాజంలో సత్సంగతులు పెంపొందుతాయని చెప్పారు. వినాయకుని రూపంలో ఉన్న లక్షణాలను మనం అలవరచుకోవడం వల్ల జీవితం సాఫల్యవంతం అవుతుందని, ప్రతి సంవత్సరం వినాయక చవితి మనకు ఆ బోధనే చేస్తుందని అన్నారు. గ్రామ ప్రజలు ఎప్పుడూ తనపై చూపుతున్న అభిమానాన్ని గుర్తుంచుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ జనసేన ఇంచార్జి అలహరి సుధాకర్, టిడిపి దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, జలదంకి శ్రీహరి నాయుడు, దగదర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెంకట్ యాదవ్, స్థానిక నాయకులు బత్తల వెంకట తేజ, పోలిశెట్టి శ్రీనివాసులు, పొట్టేళ్ల శ్రీనివాసులు, సాల్మాన్, చల్లా రాంబాబు, కప్పల సుబ్బయ్య, కప్పల మనోజ్, మామిడాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారిస్తూ క్యాబినెట్ ఆమోదం..

- కనీసం రెండు సెంట్లు ఫ్లాట్స్ ఓనర్ల కు ఇవ్వాలని నిర్ణయం..
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కృషికి అభినందనలు..



**తిరుపతి, గాయత్రి వార్తలు:**
ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని తిరుపతి శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్రవేసింది.. రెవెన్యూ విభాగం ప్రతిపాదించిన 173 వ జీవో సవరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదం తెలిపింది. ఫ్లాట్స్ ఓనర్స్ కు కనీసం రెండు సెంట్లు భూమి ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి రెండు రోజులుగా విజయవాడలోనే వుంటూ క్యాబినెట్ అజెండాలో శెట్టిపల్లి భూ సమస్యను అదనపు అజెండాగా చేర్చడానికి విశేషంగా కృషి చేశారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తోను యువ నాయకులు మంత్రి నారా లోకేష్ తోను చర్చించి శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరించడానికి శ్రమించారు. శెట్టిపల్లి రైతులు, ఫ్లాట్స్ కొనుగోలుదారులు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిరుమలపై జిఎస్టి ఎత్తివేయాలి - కందారపు మురళి

**తిరుపతి, గాయత్రి వార్తలు:**
తిరుమల కొండపై జీఎస్టీ పన్నులను ఎత్తివేయాలని టీటీడీ ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 22వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో ఈ చర్యను ప్రకటించాలని కందారపు మురళి కోరారు. జీఎస్టీ సంస్కరణలలో విద్యారంగానికి జీరో శాతం ప్రకటించారని అదే మాదిరి తిరుమల ఆలయానికి జీరో శాతం జీఎస్టీని ప్రకటించడం ద్వారా భక్తులకు, యాత్రికులకు ఎంతగానో తోడ్పడుతుందని, ఆయా సంస్థల పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలవుతుందని కందారపు మురళి పేర్కొన్నారు. టీటీడీ పాలకమండలి ఈ దిశగా ఆలోచించి అత్యవసర పాలక మండలి సమావేశం జరిపి కేంద్ర ప్రభుత్వానికి వినతిని సమర్పించాలని కోరారు. గత ఐదేళ్లలో టీటీడీ జీఎస్టీ కింద 150 కోట్ల



రూపాయలకు పైగా చెల్లించిందని, కేవలం 2024 సంవత్సరంలోనే రూ.50 కోట్ల వరకు ఈ పన్ను చెల్లింపు ఉందని స్వయంగా లోక్ సభలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తరపున మంత్రి పంకజ్ చౌదరి ప్రకటించిన విషయాన్ని కందారపు మురళి గుర్తు చేశారు. మతపరమైన అంశాలకు, ప్రసాదాలకు, వెయ్యి రూపాయలు లోపు అద్దె చెల్లించే కాటేజీలకు జీఎస్టీ వర్తించదని అంటూనే, తిరుమలలో తయారయ్యే లడ్డూ ప్రసాదానికి సరఫరా చేసే ముడి సరుకులపై భారీగా జీఎస్టీ విధిస్తున్న అంశాన్ని ఆయన గుర్తు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఉచిత అన్నదాన పథకానికి కొనుగోలు చేసే ముడి సరుకులపై సైతం జీఎస్టీ విధిస్తున్నారని వివరించారు. ఈ చెల్లింపులు నేరుగా టిటిడి చెల్లిస్తున్న జీఎస్టీ కి అదనమని తెలిపారు. కూటమి ప్రభుత్వం, పాలకమండలి, టీటీడీ యాజమాన్యం జీఎస్టీ మినహాయింపులు కోరుతూ యుద్ధ ప్రాతిపదికన ప్రయత్నాలు చేయాలని టిటిడి బోర్డులోని బిజెపి సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి తిరుమల కొండను జిఎస్టి రహిత ప్రాంతంగా ప్రకటించి భక్తులు, యాత్రికుల మన్ననలను పొందాలని కందారపు మురళి సూచించారు.

# డయేరియా బాధితులను పరామర్శించిన శ్రీకాళహస్తి జనసేన నాయకులు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**



శ్రీకాళహస్తి నియోజకవర్గం, రేణిగుంట మండలం, గుత్తివారిపల్లిలో కలుషిత నీరు తాగడం వల్ల అనారోగ్యానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితులతో స్వయంగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే, వైద్యులతో చర్చించి, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ, స్థానిక ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు అధికారులతో చర్చించి, తక్షణ చర్యలు చేపట్టాలని కోరనుంది అని గ్రామంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడానికి అవసరమైన అన్ని చర్యలు స్థానిక ఎమ్మెల్యే గారితో మరియు అధికారులతో మాట్లాడి తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, విజయ్, మాధవ మహేష్, శ్రీమతి కవిత,ఈర్ల చిరంజీవి,రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై పోరాటం చేయక తప్పదు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
సమరశీల పోరాటాల ద్వారానే ఆశా వర్కర్లు తమ హక్కులను సాకారం చేసుకోగలరని సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ధనలక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆశాల సమస్యల పరిష్కారానికి వారు చేసిన పోరాటాలే కారణమని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్ల యూనియన్ తిరుపతి జిల్లా 2వ మహాసభలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ జెండాను ధనలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానుద్దేశించి ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని చెప్పారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్లకు మోకరిల్లుతున్నాయని మండిపడ్డారు. ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యాన పెద్ద ఎత్తున పోరాడి గ్రాట్యూటీ, మెటర్నటీ లీవు సాధించుకున్నారని చెప్పారు. పోరాటాలతోనే 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, రిటర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంపు, ఏడాదికి రూ. 5 వేలు చొప్పున గరిష్టంగా రూ.లక్షా 50వేలు గ్రాట్యూటీ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ 94ను విడుదల చేసిందని గుర్తు చేశారు. ట్రేడ్ యూనియన్లు పోరాడి సాధించుకున్న కనీస వేతన హక్కులను కూడా సాకారం చేసుకునేందుకు ఆశాలు నడుం కట్టాలన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు, పెన్షన్ మంజూరు, కార్యకర్తగా గుర్తింపు వచ్చే వరకు సమరశీల పోరాటాలు చేయక తప్పదని స్పష్టం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం,




ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, కార్యదర్శి పెనగడం గురవయ్య, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు కవిత, కార్యదర్శి లక్ష్మి, ఉష, ఆర్ లక్ష్మి, సుజాత, నాగరాజు, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
రేణిగుంట మండలం గుత్తి వారి పల్లి గ్రామం నందు త్రాగునీరు కలుషితం కావడంతో సుమారు 40 మంది డయేరియాతో బాలాజీ మెడికల్ కాలేజీ నందు చికిత్స పొందుతున్నటువంటి డయేరియా బాధితులను తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి హాస్పిటల్ ను సందర్శించి వారిని పరామర్శించడం జరిగినది. డిసిసి అధ్యక్షులు బాలగురువం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి హాస్పిటల్ వద్ద వైద్యులతో మరియు హాస్పిటల్ సూపరింటెండెంట్ గారితో డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అదేవిధంగా బాధితులతో మాట్లాడి వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని వారికి భరోసా కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల యువజన అధ్యక్షులు ఆసిఫ్, రేణిగుంట మండల ఓబీసీ అధ్యక్షులు నగేష్,తేజ తదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ కి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
శ్రీకాళహస్తి పట్టణంలో బొజ్జల గోపాల్ అన్న బృందావన టైలర్స్ కాలనీ నందు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి వెంకట అమర్ నాథ్, అధ్యక్షులు టి బాలయ్య, పోలూరు శ్రీనివాసులు మరియు కమిటీ సభ్యులందరూ కలసి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, వారి సతీమణి రిషితమ్మ కి స్వాగతం పలకడం జరిగింది, అనంతరం లేబర్ గుర్తింపు కార్డులను వారి చేతుల మీదగా కార్మికులకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా నాన్న గారు గోపాలకృష్ణ రెడ్డి గారు టైలర్స్ ను గుర్తించి వారికి గతంలో సుమారు 300 పైగా ఇంటి పట్టాలను అందించిడం జరిగింది, ఈ కాలనీ లో కమిటీ వారు అనేక సమస్యల్ని నా దృష్టికి తీసుకురావడం జరిగింది,గత వైసిపి ప్రభుత్వం లో ఇక్కడ జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపించి చర్యలు తీసుకొని అర్హులైన టైలర్స్ కు ఇంటి పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుంది, రాబోయే రోజుల్లో మీ అందరికీ కూటమి ప్రభుత్వం లో మంచి జరుగుతుంది ఇక్కడ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం అని చెప్పారు, ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ కుమార్ గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు గారు, మహిళా నాయకురాలు సుమతి గారు, లేబర్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ మరియు కూటమి నాయకులు,



ప్రజలు పాల్గొన్నారు..

# అల్లరి నరేశ్ ..

## ఆల్కహాల్ టీజర్ విడుదల




అల్లరి నరేశ్ నటిస్తున్న తాజా సినిమా ఆల్కహాల్ . రుహానీ శర్మ కథానాయిక. మెహర్ తేజ్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. వచ్చే ఏడాది జనవరి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సత్య, నిహారిక ఎన్‌ఎమ్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. 'ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీ-జర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీ-జర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటు-డిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో సత్య సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు-కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో కాస్త క్యూరియాసిటీ-ని పెంచుతుందనే చెప్పాలి. సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. నూతన సంవత్సర కానుకగా జనవరి 1, 2026న 'ఆల్కహాల్' విడుదల కానుంది.

## జీఎస్టీలో మార్పులు.. సింగిల్ స్క్రీన్‌లకు ఊరట..




మల్టీప్లెక్స్ రాకతో ఆదరణ కోల్పోయిన సింగిల్ స్క్రీన్ థియేటర్లకు కేంద్రం ఊరట కల్పించే వార్తనిచ్చింది. రూ.100లోపు ఉన్న సినిమా టికెట్లపై జీఎస్టీని కేంద్రం తగ్గించింది. ప్రస్తుతం వీటిపై 12 శాతం జీఎస్టీ ఉండగా.. తాజాగా దాన్ని 5 శాతానికి తగ్గించింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లు, చిన్న పట్టణాల్లోని సినిమా హాళ్లకు నేరుగా ప్రయోజనం చేకూర్చే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, రూ.100 కంటే ఎక్కువ ఉంటే మాత్రం అది 18శాతం జీఎస్టీ వసూలు కొనసాగుతుంది. అంటే, మల్టీప్లెక్స్‌లు, ప్రీమియం థియేటర్లలపై నూతన జీఎస్టీతో ఎలాంటి ప్రభావం లేదు.పాప్‌కార్న్ లేకుండా సినిమా పూర్తి కాదు.. మరి గతంలో వాడివేడి చర్చకు దారి తీసి మీమ్స్‌లో హైలైట్ అయిన పాప్‌కార్న్‌పై నూతన జీఎస్టీ విధానంలో స్పష్టత వచ్చేసింది సాల్ట్ పాప్‌కార్న్ 5శాతం శ్లాబ్‌లోకి రాగా.. క్యారమిల్ పాప్‌కార్న్ 18 శాతంలోకి వస్తుంది. గతంలో ఒకే పాప్‌కార్న్‌పై ప్యాకేజింగ్‌ను బట్టి వేర్వేరుగా పన్ను విధించే వారు. తాజాగా దీనిని సవరించారు. ఇప్పుడు ప్యాక్ చేసి అమ్ముతారా? విడిగా విక్రయిస్తారా అన్నదానితో ఇక సంబంధం ఉండదు. ప్యాకేజ్డ్, విడిగా అమ్మే సాల్టెడ్ పాప్‌కార్న్‌ను 5శాతం జీఎస్టీ పరిధిలోకి, పంచదార కలిపి చేసిన క్యారమెల్ పాప్‌కార్న్ 18 శాతం పన్ను పరిధిలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్వరూపంలో కీలక మార్పులు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబులకు బదులు ఇకపై రెండే కొనసాగనున్నాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%.

## రెండు భాగాలుగా రానుందా?

మహేశ్‌బాబు - ఎస్.ఎస్.రాజమౌళి కలయికలో రూపొందుతున్న సినిమా గురించి సామాజిక మాధ్యమాల్లో ఆసక్తికరంగా చర్చ సాగుతోంది. ప్రస్తుతం కెన్యాలో చిత్రీకరణ చేసుకొంటున్న ఈ సినిమాకి సంబంధించిన కీలక విషయాలు బయటకు రావడమే అందుకు కారణం. ఆ దేశానికి చెందిన కేబినెట్ సెక్రటరీ ముసాలియా ముదావాదిని దర్శకుడు రాజమౌళి, ఇతర చిత్రబృందం ఇటీవల కలిసింది. ఆ ఫొటోల్ని ఎక్స్‌లో పంచుకుంటూ, సినిమాని 120 దేశాల్లో విడుదల చేసే ప్రణాళికలతో చిత్రబృందం ఉన్నట్టు అందులో పేర్కొన్నారు ముసాలియా ముదావాది. ఈ సందర్భంగా కెన్యా మీడియాలో ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుందనే కథనాలు వచ్చాయి. ఈ విషయాలపైనే ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చర్చ సాగుతోంది. హాలీవుడ్ సినిమాలు కూడా 120 దేశాల్లో ఒకేసారి విడుదల కావడం అరుదు. కానీ రాజమౌళి బృందం హాలీవుడ్‌కి చెందిన ప్రమోషనల్ ఏజెన్సీలను నియమించుకుని ఈ సినిమాని 120 దేశాల్లో విడుదల చేయడమే లక్ష్యంగా మార్కెటింగ్ వ్యూహాల్ని రచిస్తున్నట్టు తెలుస్తోంది.అదే నిజమైతే, ప్రపంచస్థాయిలో ఇదొక రికార్డుగా నిలుస్తుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఇప్పటివరకూ ఈ సినిమా ఎన్ని భాగాలుగా వస్తుందనేది ఎవ్వరికీ తెలియదు. గ్లోబ్ ట్రాటర్, ఎస్.ఎస్.ఎమ్.బి29 పేర్లతో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ సినిమాపై ఇప్పటివరకూ చిత్రబృందం అధికారికంగా ఎలాంటి సమాచారాన్ని బయట పెట్టలేదు. నవంబరులో ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేస్తామని దర్శకుడు ఇటీవలే వెల్లడించారు. ఈ సందర్భంగా అప్పుడే అన్ని విషయాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరసన ప్రియాంక చోప్రా నటిస్తున్న సంగతి తెలిసిందే. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రని పోషిస్తున్నారు. కె.ఎల్.నారాయణ నిర్మిస్తుండగా, కీరవాణి స్వరాలు సమకూరుస్తున్నారు.

## పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క ఘాటి గ్లింప్స్‌ను పంచుకున్న ప్రభాస్




అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన సినిమా 'ఘాటి' ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా ఈనెల 5న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా రిలీజ్ గ్లింప్స్ విడుదలైంది. అగ్రకథానాయకుడు ప్రభాస్ దీన్ని పంచుకున్నారు. 'వాళ్లు ఊరుకోరు, వీళ్ల ఊరుకోరు, అంటే నేను ఊరుకోను..' అంటూ సీరియస్ డైలాగుతో పవర్‌ఫుల్ పాత్రలో అనుష్క కనిపించారు. అనుష్క లీడ్ రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఒడిశా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ఘాటి' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటిస్తున్న సినిమా కావడంతో.. మొదటి నుంచి 'ఘాటి'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్, -ట్రైలర్.. అనుష్క చేయబోయే విధ్వంసానికి శాంపిల్‌గా ఉండగా.. లే-టె-స్ట్‌గా ప్రభాస్ చేతుల మీదుగా విడుదల అయిన రిలీజ్ -ట్రైలర్ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ రిలీజ్ -ట్రైలర్‌ను సోషల్ మీడియా ఖాతా ద్వారా రిలీజ్ చేశాడు డార్లింగ్. ఇక ఈ రిలీజ్ ట్రైలర్ మాత్రం అదిరిపోయిందనే చెప్పాలి. అనుష్క చేయబోయే ఊచకోతకు గూస్‌బంప్స్ గ్యారెంటీ అనేలా ఉంది. స్వీటీ- చేసిన యాక్షన్ సినిమాకే హైలెట్‌గా నిలిచేలా ఉంది. సూపర్బ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సాగిన రిలీజ్ -ట్రైలర్‌లో అనుష్క పర్ఫామెన్స్ మామూలుగా లేదు. శీలావతిగా ఆమె చేసిన పోరాట సన్నివేశాలు -ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈసారి దర్శకుడు క్రిష్ ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో అనుష్కతో ఊచకోత చేయించినట్టు-గా ఉంది. అనుష్క ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ముందే రానని చెప్పినప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పటికే రానాతో ఫోన్ కాల్‌లో మాట్లాడిన స్వీటికి ఇప్పుడు ప్రభాస్ రిలీజ్ -ట్రైలర్ లాంచ్ చేయడం సినిమాకు మంచి బజ్ జనరేట్ అయ్యేలా చేసింది. దీంతో.. ఘాటి రాక కోసం ఎదురు చూస్తున్నారు అభిమానులు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం థియేటర్లోకి రానుండగా.. ఇంకొన్ని గంటల్లో తెరపై శీలావతి ఊచకోతను చూడబోతున్నాం. ఈ సినిమాలో అనుష్క పాత్ర అరుంధతికి మించి ఉంటు-ందనే టాక్ అయితే గట్టిగా వినిపిస్తోంది. గతంలో క్రిష్ దర్శకత్వంలో వేదం అనే సినిమాలో నటించారు అనుష్క. ఆ సినిమాలో సరోజ పాత్ర లాగే, ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి పాత్ర ప్రత్యేకంగా ఎప్పటికి ప్రేక్షకులకు గుర్తుండిపోయేలా ఉంటు-ందనే అంచనాలున్నాయి.



### పరమ్ సుందరిలో జాన్వీ కపూర్

## విమర్శలపై క్లారిటీ ఇచ్చిన పవిత్రామీనన్

జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమాలో జాన్వీని తీసుకోవడంపై పలు విమర్శలు ఎదురైన సంగతి తెలిసిందే. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తంచేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్ ఓ వీడియో విడుదల చేయగా అది చర్చనీయాంశమైంది. తాజాగా ఆమె దీనిపై స్పష్టతనిచ్చారు. నేను నటిని కాదు.. గాయనిని.. జాన్వీకి వ్యతిరేకంగా ఒక మలయాళ నటి విమర్శలు చేసింది అనే వార్తల్లో నిజం లేదు. నేను చెప్పింది పూర్తిగా భిన్నమైన అంశం. ఇది వృత్తిపరమైన అసూయ కాదు. నిజాయితీగా చెప్పాలంటే నేను వేరొకరి నోటి దగ్గర తిండిని లాగేసుకొనే ప్రయత్నం చేయలేదు. నేను భాష గురించి మాత్రమే మాట్లాడాను. మరొక ప్రాంతానికి చెందిన వారు మలయాళం సరిగ్గా మాట్లాడలేరని చెప్పానంతే. జాన్వీ ఆ పాత్రకు న్యాయం చేసింది. నేను ఆమెను రెండుసార్లు కలిశాను. ఆమె వ్యక్తిగతంగానూ తెలుసు. సినీ ఇండస్ట్రీలో ఏ ప్రాంతం నుంచైనా నటీనటులను ఎంపిక చేసుకోవచ్చు. కాకపోతే ఇతర ప్రాంతాల నుంచి తీసుకున్నప్పుడు వారికి మన భాషను నేర్పించడానికి కోచ్‌ను నియమించుకోవాలి. అలా నియమించడం వల్ల నష్టం లేదు కదా..' అని చెప్పారు. ఇక ఈ వివాదంపై జాన్వీకపూర్ గతంలోనే స్పందించిన విషయం తెలిసిందే. 'నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతిపై నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని. 'పరమ్ సుందరి'లో నేను మలయాళ అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా' అని తెలిపారు. కేరళ యువతి, దిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో.ఈ సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకువచ్చింది.

## అమెజాన్ ప్రైమ్‌లో 11నుంచి కూలీ




రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం 'కూలీ'. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పర్వాలేదనిపించింది. ముఖ్యంగా రజనీ, నాగార్జున, సౌబిన్ షాహిర్‌ల నటన, లోకేశ్ టేకింగ్ మెప్పించింది. ఈ క్రమంలో 'కూలీ' మూవీ ఓటీటీ-ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ-వేదిక అమెజాన్‌ప్రైమ్ వీడియోలో సెప్టెంబరు 11వ తేదీ నుంచి 'కూలీ' చిత్రం ఓటీ-టీ-లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ అమెజాన్ సరికొత్త పోస్టర్‌ను పంచుకుంది. కథేంటంటే.. కింగ్‌పిన్ లాజిస్టిక్స్ అధినేత సైమన్ (నాగార్జు) శక్తిమంతమైన డాన్. ప్రభుత్వం నుంచి వైజాగ్ పోర్టును 99ఏళ్లకు లీజుకు తీసుకుని అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుంటాడు. అక్కడ ప్రతి దాన్ని నియంత్రించే వ్యక్తి దయాల్ (సౌబిన్ షాహిర్). సైమన్‌కు అతను నమ్మిన బంటు-. పోర్టులో జరిగే వ్యవహారాన్ని ఎవరు బయట పెట్టాలని చూసినా.. వాళ్లని వెతికి పట్టు-కుని అక్కడిక్కడే ప్రాణం తీసేస్తుంటాడు. అలా అంతం చేసిన వారి శవాల్ని సాక్ష్యాధారాల్లేకుండా మాయం చేయడం సైమన్ ముఠాకు ఓ సవాల్‌గా మారుతుంది. సరిగ్గా అప్పుడే రాజశేఖర్ (సత్యరాజ్) కనిపెట్టిన మొబైల్ క్రిమేటర్ కుర్చీ గురించి తెలుస్తుంది. దాని ప్రత్యేకత గురించి తెలుసుకున్న సైమన్.. తన నేరాల్ని కప్పిపుచ్చేందుకు రాజశేఖర్‌ను తనతో కలిసి పని చేయమని కోరతాడు. లేదంటే అతని ముగ్గురు కూతుర్లను చంపేస్తానని బెదిరిస్తాడు. దీంతో తప్పక ఆ పని చేసేందుకు కూతురు ప్రీతి (శ్రుతిహాసన్)తో కలిసి రంగంలోకి దిగుతాడు. కానీ, అంతలోనే అనూహ్యంగా రాజశేఖర్ హత్యకు గురవుతాడు. దీంతో ఆ హత్యకు కారణమైన వాళ్లను వెదికి పట్టుకోవడంలో కథ ఆసక్తికగా మారుతుంది.

## ఆంధ్రాకింగ్ తాలూకా...రామ్

టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్నతాజా ప్రాజెక్ట్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన -టైటిల్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. కాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ లాంచ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను సెప్టెంబర్ 8న లాంచ్ చేయబోతున్నారు.

